మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

ప్రజలకు బీజేపీ చేసిందేమీలేదు : ఎమ్మెల్యే

చిట్యాల/టేకుమట్ల, ఏప్రిల్ 13 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులు, ప్రజలకు చేసిందేమి లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం చిట్యాల మండలంలోని జూకల్, టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లిలో నిర్వహించిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యతో కలిసి పాల్గొన్నారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామన్న హామీని ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు పథకాలను అమలు చేస్తున్నదన్నారు. సమావేశంలో కాంగ్రెస్ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు కత్తి వెంకట స్వామి, రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి, రాష్ట్ర నాయకులు రామ నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు మధువం శీకృష్ణ, కిషన్, దొడ్డికిష్టయ్య, కొ మురయ్య, మూలశంకర్ గౌడ్, ఎంపీటీసీ డబ్బెట అనిల్, టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, శ్రీకాంత్, కత్తి సంపత్, తోట గట్టయ్య, చిరంజీవి తదితరులున్నారు.

ధాన్యం కొనుగోళ్లపై ఎస్టె ఆరా..

- 'నమస్తే' కథనానికి స్పందించిన వెంకటేశ్వర్‌రావు
- పలువురు రైతుల నుంచి వివరాల సేకరణ

వాజేడు, ఏప్రిల్ 13 : మండలంలో ధాన్యం కొనుగోళ్లపై ఎస్సై వెంకటేశ్వర్ రావు ఆరా తీశారు. శనివారం నమస్తే తెలంగాణలో 'రెక్కల కష్టం దళారుల పాలు' కథనానికి ఆయన స్పందించారు. మండలంలోని పలువురు రైతుల నుంచి ధాన్యం కోనుగోళ్లు, అమ్మకాలపై ఆరా తీశారు. ఎంత మంది వ్యాపారులు ధాన్యం కొంటున్నారు.? మార్కెట్ ధర ఎంత ఉంది.? వ్యాపారులు ఎంతకు కొంటున్నారు.? అని రైతులతో చర్చించి నట్లు చెప్పారు. పంటకు పెట్టుబడి పెట్టిన వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్నమని కొందరు రైతులు ఎస్సైకి చెప్పారు. వ్యాపారికి ధాన్యం ఇవ్వకపోతే మళ్లీ పెట్టుబడి పెట్టడని తెలిపారు. తూకంలో మోసం, ధరల్లో వ్యత్యాసం ఉంటే నేరుగా ఫిర్యాదు చేయాలని ఎస్సై రైతులు సూచించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

కార్యక్రమంలో ఎస్సై సాంబమూర్తి

గణపురం, ఏప్రిల్ 13 : మండలంలోని చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సై మచ్చ సాంబమూర్తి హాజరై విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, వినయం, విధేయతతో విద్యనభ్యసించాలన్నారు. కాగా, హైస్కూల్ విద్యార్థులకు ఐఐటీ టాపర్స్ అకాడమీ, విశ్వం ఎడ్యూటెక్ అబాకస్ సంస్థ ప్రశంసాపత్రాలు అందజేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీశ్, డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, అనిల్, రజిని, కావ్య, ఝాన్సీ, కాళేశ్వరి, స్వర్ణలత పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం

- నన్ను అంతమొందించాలని కుట్రలు
- మహనీయుల బాటలోనే సాగుతా
- బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు



సమావేశంలో మాట్లాడుతున్న పుట్ట మధు

మహదేవపూర్, ఏప్రిల్ 13 : బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యమని పెద్దపల్లి జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు అన్నారు. మహనీయుల దీక్షాపరులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి శనివారం మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మాసం మహనీయుల మాసమన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఈ నెలలోనే జన్మించారని, వారి ఆశయ సాధనలో భాగంగా ప్రత్యేకంగా 11న మహనీయుల దీక్షా చేపట్టామని, ఇది ఆదివారంతో ముగుస్తుందన్నారు. ఆనాడు అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయులను బ్రాహ్మణ కాంగ్రెస్ పార్టీ అణగదొక్కేందుకు తీవ్ర ఒత్తిడులకు గురిచేసిందని, అయినా వారు తలొగ్గకుండా ముందుకు సాగారన్నారు. తాము సైతం మహనీయుల బాటలో పయనిస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్నామన్నారు. మంథని ప్రస్తుత ఎమ్మెల్యే మాయ మాటలు చెప్పి, బహుజనుల ఓట్లతో గెలిచి వారి అభివృద్ధిని విస్మరించారన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం పాటుపడుతున్న తనను అంతమొందించాలనే కుట్రలకు తెరలేపుతున్నారని ఆయన ఆరోపించారు. తాను ఎన్ని ఇబ్బందులెదురైనా మహనీయుల బాటలో సాగుతూ బహుజన రాజ్యాధికారం కోసం నిరంతరం కృషి చేస్తానని పుట్ట మధు అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, మండల మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్పప్నా మల్లారెడ్డి, సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, తడకల రమేశ్, చల్లా ఓదెలు, లింగాల రామయ్య, కారెంగుల బాపురావు, పోత వెంకట స్వామి, మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనను ఛీ కొడుతున్న ప్రజలు

- వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడడం ఖాయం
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వెంకటేశ్, జిల్లా కార్యదర్శి సాయిలు

మాట్లాడుతున్న వెంకటేశ్

కృష్ణకాలనీ, ఏప్రిల్ 13 : కేంద్రంలో అధికారంలో ఉండి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పాలనను దేశ ప్రజలు ఛీ కొడుతున్నారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ చిత్తుగా ఓడిపోవడం ఖాయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జే వెంకటేశ్, జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కంపేటి రాజయ్య అధ్యక్షతన నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వెంకటేశ్, సాయిలు మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకిచ్చిన హామీలను విస్మరించి, దేశంలో మతోన్మాదాన్ని పెంపొందించిందన్నారు. 49 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా కుదించి, వారి పొట్ట కొట్టిందని, దేశంలో రైతు వ్యతిరేక విధానాలను తీసుకువచ్చిందన్నారు. మోదీ పాలనలో మహిళలకు రక్షణ లేదని, వారిని వంటింటి కుందేళ్లుగా చేయాలని చూస్తున్నదన్నారు. దేశంలో నియంతగా వ్యవహరిస్తున్న బీజేపీని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు రమేశ్, రాజేందర్, రాజయ్య, దేవేందర్, రజినీకాంత్, శ్రీకాంత్, ప్రీతి, శేఖర్, శ్రావణ్, రవి, రవికుమార్, మహేందర్, లక్ష్మి, రజిని తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

టేకుమట్ల, ఏప్రిల్ 13 : టేకుమట్ల పోలీస్ స్టేషన్‌ను భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి కేసుల పురోగతిపై ఎస్సై ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, వాహనాలను తరచూ తనిఖీలు చేస్తూ సంఘ విద్రోహక శక్తులపై నిఘా పెంచాలన్నారు. అనంతరం మానేరులో ఇసుక అక్రమ రవాణా జరిగే ప్రదేశాలను పరిశీలించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుపడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. ఆయన వెంట భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, చిట్యాల సీఐ మల్లేశ్‌యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

కూలగొట్టిన పాఠశాల ప్రహరీ

పాఠశాల స్థలం కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

వెంకటాపూర్, ఏప్రిల్ 13 : మండలంలోని లక్ష్మీదేవిపేట ఉన్నత పాఠశాలకు చెందిన స్థలంలో నిర్మించిన ప్రహరీని కూల్చి కబ్జాకు యత్నిస్తున్నారని కలెక్టర్‌కు హెచ్ఎం ఫిర్యాదు చేశారు. ఈ నెల 11, 12 తేదీల్లో పాఠశాలకు రంజాన్ సెలవు కావడంతో ప్రహరీని కూల్చి సుమారు ఐదు నుంచి ఆరు గుంటల వరకు భూమికి సిమెంట్ పోల్స్ పాతినిట్లు శనివారం గుర్తించామన్నారు. ఈ విషయంపై స్పందించి పాఠశాలకు రక్షణ కల్పించాలని హెచ్ఎం, ఉపాధ్యాయులు కోరారు.

శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

వర్ధంతి వేడుకల్లో వక్తలు

భూపాలపల్లి రూరల్ : శ్రీపాదరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్/ మల్హర్/ కాటారం, ఏప్రిల్ 13 : పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం దుద్దిళ్ల శ్రీపాదరావు ఎనలేని కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు. శనివారం జిల్లాలోని పలు మండలాల్లో శ్రీపాదరావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్ రెడ్డి, పీసీసీ సభ్యుడు మధు, ఐఎన్‌టీయూసీ నాయకులు రాజేందర్, బుచ్చయ్య, కౌన్సిలర్లు శ్రీనివాస్, రవీందర్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు. మల్హర్ మండలం కొయ్యూరులో నిర్వహించిన వేడుకల్లో ఎపీపీ మలహాల్ రావు, మండల అధ్యక్షుడు మడితల రాజయ్య, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ తదితరులు పాల్గొన్నారు. కాటారంలోని గారెపల్లి ప్రధాన కూడలిలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండలాధ్యక్షుడు వీ ప్రభాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు సందీప్, మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహేశ్ పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారి ఇంట్లో పోలీసుల తనిఖీలు

రూ. 4.57లక్షల నగదు, చెక్కులు, బాండు పేపర్లు స్వాధీనం

ఏఎస్పీ సమక్షంలో సోదాలు చేస్తున్న ఎస్సై

ఏటూరునాగారం, ఏప్రిల్ 13 : మండలకేంద్రానికి చెందిన వడ్డీ వ్యాపారి భూక్యా సునీత నివాసంలో శనివారం ఏఎస్పీ మహేశ్ గీతె సమక్షంలో ఎస్సై కృష్ణప్రసాద్ బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా రూ.4,57,410లతో పాటు, ప్రామిసరీ నోట్లు, చెక్కులు, భూమి పత్రాలు, బాండ్ పేపర్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా వడ్డీ వ్యాపారం చేస్తున్నట్లు విశ్వసనీయంగా అందిందన్నారు. ఈ మేరకు సెర్చ్ వారెంట్‌తో పాటు, ఇద్దరు పెద్ద మనుషుల సమక్షంలో సునీత నివాసంలో తనిఖీలు చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది సుధాకర్, గోపి, సదానందం, నాగలక్ష్మి, సుమలత పాల్గొన్నారు.

బోరునర్సాపురం, తిమ్మంపేటలో ఎక్సైజ్ దాడులు

మంగపేట, ఏప్రిల్ 13 : మండలంలోని బోరునర్సాపురం, తిమ్మంపేట గ్రామాల్లో శనివారం ఏటూరునాగారం ఎక్సైజ్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రమ్ముల్లో నిల్వ చేసిన 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు సంపత్, షమీనా, రాంబాబుపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది నవీన్, తిరుపతి, వీరన్న పాల్గొన్నారు.

ఇసుక లారీని ఢీకొన్న ధాన్యం లారీ

వాజేడు, ఏప్రిల్ 13 : మండలంలోని మండపాక గ్రామం వద్ద శనివారం ఇసుక లారీని ధాన్యం లోడు లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ ముందు భాగం కొంత దెబ్బతిన్నది. ఈ ఘటనలో ఎవరికి ఏమీ కాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. రహదారికి ఇరువైపులా లారీలు నిలుపడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని వారు కోరుతున్నారు.

మట్టిని తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు సీజ్

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 13 : భూపాలపల్లి మండలం మోరంచపల్లి సోలిపేట చెరువులో నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు, ఒక జేసీబీని శనివారం సీజ్ చేసి పలువురిపై కేసు నమోదు చేసినట్లు నీటి పారుదల శాఖ డీఈ బస వప్రసాద్, ఏఈ షరీఫుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు లేకుండా చెరువు మట్టిని తరలించడం నేరమని, ఎవరికైనా అవసర ముంటే ముందుగా అనుమతి తీసుకోవాలని సూచించారు. మండలంలోని చెరువుల నుంచి మట్టి, మొరాన్ని కొందరు అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం ఉందని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

రక్తపోటుతో రైతు మృతి

వాజేడు,ఏప్రిల్ 13 : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన రైతు కే సీతారామయ్య (48) హైబీపీతో మృతి చెందాడు. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. రోజులాగానే శుక్రవారం రాత్రి సీతారామయ్య భోజనం చేసి నిద్రపోయే సమయంలో హైబీపీతో కుప్పకూలాడు. కుటుంబ సభ్యులు చెరుకురులోని ప్రైవేట్ దవాఖానకు తరలించి, మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం ప్రభుత్వ దవాఖానకు, వైద్యుల సూచన మేరకు ములుగు జిల్లా వైద్యాశాలకు తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గమధ్యంలో మృతి చెందాడు.ఆయనకుభార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి ..

రేగొండ, ఏప్రిల్ 13 : రోడ్డు ప్రమాదంలో గాయపడిని వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై ఎన్ రవికుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా బాంబ్రాఘాట్ మండలం శోభానగర్‌కు చెందిన లాల్సూవాలే తెలామి సెంట్రింగ్ పని కోసం నెల రోజుల క్రితం వరంగల్‌కు వచ్చాడు. వృత్తిలో భాగంగా శుక్రవారం వరంగల్ నుంచి భూపాలపల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో అతివేగంగా వచ్చిన డీసీఎం వెనుక నుంచి ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే చికిత్స కోసం ఎంజీఎంకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య మాధురి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నలుగురు అరెస్ట్

మహదేవపూర్, ఏప్రిల్ 13 : మండలంలోని బెగ్లూరు శివారులోని మిర్చి కల్లాల్లో పేకాడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు శుక్రవారం రాత్రి దాడులు చేశారు. ఈ సందర్భంగా నలుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి నాలుగు సెల్‌ఫోన్లు,రూ. 23,550 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ లిపారు. మరికొందరు పరారీలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

నారాయణపూర్‌లో స్వయంపాలన

విద్యార్థులతో ఉపాధ్యాయులు

వెంకటాపూర్, ఏప్రిల్ 13 : మండలంలోని నారాయణపూర్ గ్రామ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంగా డీ ఐశ్వర్య, ఎంఈవోగా క్రాంతికుమార్, డీఈవోగా ఎన్ వరుణ్ వ్యవహరించారు. అనంతరం ఎనిమిదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పపాఠశాల హెచ్ఎం టీ ఓదెలు, ఉపాధ్యాయులు కమలాకర్, వెంకటేశ్, వనిత, వెంకటేశ్వర్లు, కృష్ణంరాజు, శ్రీధర్‌రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలు

కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

గణపురం, ఏప్రిల్ 13 : ఉపాధి హామీ కూలీలకు వంద రోజుల పనిదినాలు కల్పిస్తామని ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువులో జరుగుతున్న పూడికతీత పనులను ఇన్‌చార్జి ఏపీవో రాజుతో కలిసి పరిశీలించి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. 15 రోజుల్లో కూలీ డబ్బులు ఇచ్చేలా కృషిచేస్తానన్నారు. అలాగే మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో చేపట్టిన పైప్‌లైన్ మరమ్మతు పనులను ఎంపీడీవో పరిశీలించారు. నీటి ఎద్దడి లేకుండా ప్రతి గ్రామంలో చేతిపంపులు, బోరు మోటర్లు, పైపులైన్లు, గేట్ వాల్వ్‌లు రిపేర్ చేయించినట్లు చెప్పారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ శ్రావణ్, పంచాయతీ కార్యదర్శి విజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి ఉన్నారు.

పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలి

అమ్మ ఆదర్శ కమిటీలు పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఇన్‌చార్జి ఏపీఎం ఇమామ్ సూచించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలకు కావాల్సిన తాగునీరు, ఆట స్థలాలు, వంటశాలలు, మరుగుదొడ్లు, మూత్రశాలలు తదితర సౌకర్యాలు కల్పించేందుకు కమిటీలు కృషి చేయాలన్నారు. సమావేశంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

తలంబ్రాలను గోళ్లతో తీస్తున్న భక్తులు

గోటి తలంబ్రాల కార్యక్రమం ప్రారంభం

ములుగురూరల్, ఏప్రిల్13 : ములుగు జిల్లా కేంద్రంలోని సీతారామ చంద్ర స్వామి (శ్రీక్షేత్రం)లో శ్రీరామనవమి పండుగలో భాగంగా శనివారం వడ్లను గోటితో ఒలిచి తలంబ్రాలుగా తయారు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గండ్రకోట కుమార్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తోట రాధ, ఓదెల సరళ, కుందోజ్వల శారధ, సూర లావణ్య, జెల్ల రజిత, కొత్త కొండ అశ్విత, తోకల స్వరూప, తోకల భవ్య, ఇమ్మడి లక్ష్మి పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలి

వాజేడు/ వెంకటాపురం (నూగూరు), ఏప్రిల్ 13 : అసాంఘిక శక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాజేడు, వెంకటాపురం ఎస్సైలు చావళ్ల వెంకటేశ్వర్ రావు, రేఖ అశోక్ అన్నారు. శనివారం వాజేడు మండలం మొరుమురు గ్రామ పంచాయతీ పరిధి బిజినేపల్లి, వెంకటాపురం మండలం సూరవీడు కాలనీలో సీఆర్పీఎఫ్, పోలీసులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి అపరిచిత వ్యక్తులు వస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. యువత కోడిపందేలు, మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి, గుడుంబా, బెల్లం వంటి వాటిని సరఫరా చేసినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాల సీజ్

మహదేవపూర్, ఏప్రిల్ 13 : మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నాకాబందీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్లు, ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాలను తనిఖీ చేశారు. నంబర్ ప్లేట్స్ లేని 15 ద్విచక్ర వాహనాలు, సరైన పత్రాలు లేని పలు వాహనాలను సీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు సరైన పత్రాలు, నంబర్ ప్లేట్స్ తప్పసరిగా కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. నింబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ రాజేశ్వరరావు, ఎస్సై ప్రసాద్, సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

చోరీకి గురైన సెల్‌ఫోన్ల అప్పగింత

తాడ్వాయి, ఏప్రిల్ 13 : మేడారం మహా జాతరలో భక్తులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను శనివారం ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారానికి చెందిన మోడు గీత, వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లెంకలపల్లికి చెందిన ఎద్దు రామ్మూర్తి, తాడ్వాయి మండలం ఎల్కాకకు చెందిన జజ్జరి రాకేశ్, భూపాలపల్లి జిల్లా కాటారానికి చెందిన ఆవుల వెంకటేశ్ గద్దెల వద్దకు వెళ్తున్న క్రమంలో సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారన్నారు. వారి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి సెల్‌ఫోన్లను రికవరీ చేసి అందజేసినట్లు చెప్పారు.

అగ్నిమాపక పోస్టర్ ఆవిష్కరణ

ములుగురూరల్, ఏప్రిల్13 : ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్లను సీఐ రంజిత్‌కుమార్ అగ్నిమాపక కేంద్ర అధికారి ఎండీ అబ్దుల్‌రహీమ్‌తో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబైలో సంభవించిన అగ్నిప్రమాదంలో 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది విధుల్లో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. వారి స్మారకార్థం ప్రతి ఏటా దేశ వ్యాప్తంగా వారోత్సవాలు చేపడుతున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా అగ్నిప్రమాదం జరిగితే చేపట్టాల్సిన నివారణ చర్యలపై మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది నగేశ్, మధుసూదన్, భార్గవ్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

మంగపేట, ఏప్రిల్ 13 : తెలంగాణ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యూటీఎఫ్) 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మండలంలోని చుంచుపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంఘం అధ్యక్షుడు గుండం పురుషోత్తం పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు మాట్లాడుతూ 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, ఎన్నికల కోడ్ ముగియగానే పదోన్నతులు కల్పిస్తూ బదిలీలు చేపట్టాలన్నారు. ఈసీ అనుమతి తీసుకొని రెండు డీఏలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ముల కాల వెంకటస్వామి, చింత కృష్ణమూర్తి, మొడెం హన్మంతరావు, హెచ్ఎం చేల శాంతకుమారి, ఇర్ప వేణు, నర్సింగరావు పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో చిరుజల్లులు

ఏటూరునాగారం, ఏప్రిల్ 13 : ఏటూరునాగారం మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం కురిసిన చిరుజల్లులకు వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. దీంతో ఎండ వేడిమితో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

జిల్లా ఫార్మాసిస్ట్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నరేశ్

ఏటూరునాగారం, ఏప్రిల్ 13 : ములుగు జిల్లా ఫార్మాసిస్ట్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గుర్రపు నరేశ్, ఉపాధ్యక్షుడిగా ఇప్పకాయల ఉదయ్‌కిరణ్ నియామకమైనట్లు ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ గౌడ్ శనివారం తెలిపారు. నరేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షునికి కృతజ్ఞలు తెలిపారు.

ధర్మవరంలో కోదండ రామాలయ ప్రత